

6 లో..

## చేపూరి ముత్యం నిర్మల పెళ్లిరోజున అన్నదానం

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు : 14

## కృష్ణమ్మ సాక్షిగా ఒక్క చుక్క నీటిని
# వదులుకోము.. మంత్రి ఉత్తమ్

జవహర్ లిఫ్ట్ పనులు మే లాస్ట్ కల్లా కంప్లీట్ చేయాలి

6సార్లు ఎం ఎల్ ఏ గా, ఒకసారి ఎం పి గా గెలిపించిన ఈ ప్రాంతం అభివృద్ధే నా లక్ష్యం



వార్త 2లో



## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్గొండ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల విషయమై మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ...మిగతా 2లో

## రెవెన్యూ అధికారుల నోటీస్ బోర్డు
# అంటే లెక్కేలేదు..?

ప్రభుత్వ సీలింగ్ భూమిలో రోడ్డు వేసిన వెంచర్ యజమానులు

సీలింగ్ భూమిలో నుంచి వెళ్లకుండా కందకం తవ్విన రెవెన్యూ అధికారులు

హెచ్చరిక బోర్డు నాటినా కందకాన్ని పూడ్చి వేస్తున్న అగంతకులు

ప్రభుత్వ సీలింగ్ భూమిలో నుంచి అక్రమంగా రోడ్డు వేయడంతో మండల రెవెన్యూ శాఖ రోడ్డుకు అడ్డంగా కందకం తవ్వి నోటీస్ బోర్డును ఏర్పాటు చేసినా అగంతకులు వాటిని పట్టించుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు నాటిన హెచ్చరిక బోర్డు ను చూసి కూడా దానిని పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.




8 లో..



## ' నక్ష 'కు పట్టణ ప్రజలు పూర్తిగా సహకరించాలి

పట్టణ భూములకు హక్కుల రికార్డులు ఏర్పాటు చేసే 'నక్ష' కార్యక్రమానికి పట్టణ ప్రజలు సహకరించాలని మిర్యా లగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు.

వార్త 2లో

## క్రీడాకారులకు కిట్లు అందజేత

**ఆలేరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన క్రీడాకారులకు యువతకు శాలివాహన సంఘం మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్ 3000 రూపాయలు విలువ చేసే వాలీబాల్, నెట్ కిట్లను మంగళవారం అందజేశారు. యువతకు క్రీడా కిట్లతో సహాయ సహకారాలు అందించినందుకు గ్రామ ప్రజలు అభినందించారు. తన వంతు సహాయంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని గ్రామ ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో రాహుల్, రాజు, అనిల్, సునీల్, శ్రీను, భరత్, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపును ఇచ్చిందని, తర్వాత పరీక్షకు హాజరయ్యే వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించరని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థులు మొత్తం కలుపుకొని 19835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద తనిఖీకి మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదని, అందువల్ల పరీక్ష కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన బస్సులు నిర్వహించాలని, విద్యుత్ అధికారులు



అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పంచాయతీ అధికారి శానిటేషన్ చూడాలని, మిషన్ భగీరథ అధికారులు తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్స సౌకర్యాలతో ఏఎన్ఎం లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే రోజున చుట్టుపక్కల ఉండే జిరాక్స్ కేంద్రాలు అన్ని మూసివేయాలని, పరీక్షలు జరిగే రోజున మధ్యాహ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలను తెరవవద్దని ఆయన కోరారు. ఆయా శాఖల అధికారులు పరీక్ష కేంద్రాలను



ముందే సందర్శించి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ' నక్ష 'కు పట్టణ ప్రజలు పూర్తిగా సహకరించాలి

## సర్వే సిబ్బందికి ఇంటి వివరాలు ఇవ్వాలి

## నక్ష తో పట్టణ భూములకు హక్కుల రికార్డుల ఏర్పాటు

## – సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):**

పట్టణ భూములకు హక్కుల రికార్డులు ఏర్పాటు చేసే 'నక్ష' కార్యక్రమానికి పట్టణ ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారత ప్రభుత్వ పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఫ్లాగ్ షిప్ పథకం చేపడుతుందన్నారు. ఈ పథకం ద్వారా పట్టణ ప్రాంతాలలోని భూములు మరియు ఆస్తులపై భౌగోళిక సమాచార ఆధారిత కడాస్ట్రల్ సర్వే నిర్వహించి వ్యవసాయ భూముల తరహాలోనే పట్టణ భూముల కూడా హక్కుల రికార్డు పొందుపరచడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఈ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా 10 మున్సిపాలిటీల్లో అమలు చేయటానికి ఎంపిక చేశారని అందులో మిర్యాలగూడ ఒకటి అని తెలిపారు. నేషనల్ జియోస్పాటికల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్(నక్ష) లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తులపై వివరాత్మక పట్టణ సర్వే నిర్వహించి, కడస్ట్రల్ రీ సర్వే చేపడతారన్నారు. ఇందుకోసం సర్వే ఆఫ్ ఇండియా ద్వారా ఫిబ్రవరి నెలలో విమాన సర్వే నిర్వహించడంజరిగిందన్నారు. పట్టణానికి సంబంధించిన 2డి ఆర్థో-రెక్టిఫైడ్ చిత్రాలు, త్రీడీ భౌగోళిక డేటా రూపొందించబడు తుందన్నారు. అనంతరం సర్వే డేటా కచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు జి ఎన్ ఎస్ ఎస్ రోవర్లు, డేటా సేకరణ టాబ్లెట్ల సహాయంతో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఇట్టి సర్వేను నిర్వహించేందుకు మండల సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో కలిపి 5 టీం లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్వేకు వచ్చే టీమ్లకు పట్టణ ప్రజలు సహకరించి ఇంటికి సంబంధించిన వివరాలు అందచేయాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం చేసే నక్ష కార్యక్రమానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, రెవిన్యూ,మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణమ్మ సాక్షిగా ఒక్క చుక్క నీటిని వధలుకోము..మంత్రి ఉత్తమ్

## జవహర్ లిఫ్ట్ పనులు మే లాస్ట్ కల్లా కంప్లీట్ చేయాలి

## 6సార్లు ఎం ఎల్ ఏ గా, ఒకసారి ఎం పి గా గెలిపించిన ఈ ప్రాంతం అభివృధే నా లక్ష్యం

**పాలకవీడు, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కృష్ణా పరివాహ ప్రాంతం ప్రజలు నన్ను ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా గెలిపించడం వారి యొక్క అభిమానానికి నిదర్శనం అని ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ యొక్క జవహర్ లిఫ్ట్ ను మరో వంద కోట్లు ఎస్టిమేషన్ పెంచి పదివేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కృష్ణ గోదావరి నది జలాల్లో చుక్క నీటిని వదులుకునే ప్రసక్తి లేదని అన్నారు, గత టబి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదంపై నీటి పోరాటం చేస్తామని కృష్ణ, ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వంపై అవసరమైతే సుప్రీంకోర్టులో తమ వాదనలను వినిపిస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కృష్ణ,గోదావరి జిల్లాలలో 512 క్యూసెక్కుల నీళ్లను ఆంధ్రకు ఇచ్చి, 299 క్యూసెక్కులు నీరు మాకు సరిపోతాయి లే అని బి ఆర్ఎస్ వాళ్ళు అంటే, మాకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 512 క్యూసెక్కులు తెలంగాణకు ఇచ్చి 299 టీ ఎం సి లు ఆంధ్రకు తీసుకుపోవాలని మేము చెప్పాము అని అన్నారు. దేశంలో 29 రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం చరిత్రలోనేఈ ఖరీఫ్ లో 148లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండించామని, రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ 20వేల కోట్లు ఇచ్చామని అన్నారు. జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించి మే నెలలో పనులు పూర్తి చేసేవిధంగా పనులు జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'ఆయుష్షు' పెంచుతానంటూ.... బంగారం కొట్టేస్తున్న మంత్రగాడు..!

## ఆటకట్టించిన టూ టౌన్ పోలీసులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):

ఈజీ మనీ.. జల్సాలకు అలవాటు పడిన ఆయుర్వేద వైద్యుడు.. మంత్రగాడి అవతారం ఎత్తాడు.. నీకు ప్రాణ హాని ఉంది.. త్వరలోనే చస్తావు.. అని అమాయకులను బెదిరిస్తూ.. గండం గట్టెక్కాలి అంటే ప్రత్యేక పూజ చేయాలి అమ్మవారికి ముడుపు కట్టాలంటూ బంగారం నగదు అపహరిస్తున్న అంతర్జిల్లా మంత్రగాడి ఆట కట్టించారు.. మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు. మంగళవారం స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితున్ని హాజరు పరిచి వివరాలు వెల్లడించారు టూ టౌన్ సి ఐ జెట్టి సోమ నరసయ్య. వివరాలు ఇలా ఉన్నాయి సూర్యాపేట జిల్లా, ఆత్మకూర్ (ఎస్) మండలం, గట్టికల్ గ్రామానికి చెందిన కోన వినోద్ కుమార్ ఆయుర్వేద వైద్యుడిగా పని చేస్తుండేవాడు. మిర్యాలగూడ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన హడావత్ శిరీష గోవింద్ దంపతులు తమ పిల్లల అనారోగ్య సమస్యలు బాగు చేసుకునేందుకు అప్పుడప్పుడు వినోద్ వద్దకు వెళుతుండేవారు. వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న వినోద్ ఎలాగైనా వారి వద్ద బంగారం,నగదు అపహరించాలని పథకం వేశాడు. గోవింద్ కు ప్రాణగండం ఉందని, త్వరలో చనిపోతాడని భయభ్రాంతులకు గురిచేశాడు. గండం తప్పలంటే ప్రత్యేక పూజలు చేయాలని, 13,200 నగదు ఫోన్ పే చేయించుకోవడంతో పాటు, పూజలో భాగంగా అమ్మవారికి ముడుపు కట్టాలంటూ సుమారు 5.7 తులాల బంగారం ముడుపు కట్టినట్టే కట్టి, చకచక్యంగా బంగారాన్ని అపహరించాడు. 41 రోజులపాటు మూట



విప్పవద్దంటూ ఆదేశించడంతో, 41 రోజుల తర్వాత మూట ఇప్పి చూసిన దంపతులు బంగారం మాయం అవటంతో గొల్లుమన్నారు. తాము మోసపోయామని గ్రహించి టూ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన స్టైల్ లో విచారించగా మరిన్ని నేరాలు వెలిగు చూసాయని, మేళ్లచెరువులో పెళ్లి పేరు చెప్పి ఆరు తులాల బంగారం, నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో ఒకరిని, సూర్యాపేట పట్టణంలో ఒకరి వద్ద, నూతనకల్ మండలం పెద్ద నెమలి గ్రామంలో ఓ కుటుంబాన్ని మాయమాటలతో బెదిరించి బంగారాన్ని అపహరించి, బంగారాన్ని ప్రైవేటు కంపెనీల వద్ద కుదవ పెట్టి డబ్బులు తీసుకుని దర్జాగా జల్సాలు చేస్తున్నాడని వివరించారు. నిందితుడి వద్ద మూడు తులాల బంగారం, మొబైల్ ఫోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సోమనర్సయ్య మాట్లాడుతూ మంత్రాలు, పూజలు అంటూ వచ్చే నకిలీ వైద్యులు,బాబాలు, మంత్రగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బి. రాంబాబు,రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

నాంపల్లి,ఫిబ్రవరి,24(ప్రజాజ్యోతి):ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ రజనీకాంత్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ టి స్వామి తెలిపారు. బుధవారం స్థానిక కళాశాలలో పరీక్ష విధులలో పాల్గొనే ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణ పట్ల వారికి సూచనలు చేశారు.ప్రథమ సంవత్సరం పరీక్షకు 437 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు



412 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.నాంపల్లి ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ కళాశాల, గుర్రంపోడు ఆదర్శ పాఠశాల , మైనార్టీ గురుకుల పాఠశాల , కస్తూర్బా గాంధీ పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు... విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్షలను ప్రశాంత వాతావరణంలో రాయాలని వారు సూచించారు.. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## తాడూరి వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన కుమ్మరి సంఘం నాయకులు

చిట్యాల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి)

: మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు తాడూరి చంద్రం తండ్రి తాడూరి వీరయ్య గత మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది. మంగళవారం చంద్రం ని చిట్యాల లో వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించి, వారి నాన్న వీరయ్య చిత్ర పటానికి నివాళు లర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, జిల్లా కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి రమేష్,



చిట్టిమళ్ళ దశరథ, నిదానంపల్లి వెంకటస్వామి, కంచర్ల రాము, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నిమ్మనగోటి శ్యాం ప్రసాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎలిజాల వెంకన్న, చిట్యాల మండల కన్వీనర్ పాకాల దినేష్, చిట్యాల పట్టణ అధ్యక్షులు అర్రూరి సత్తయ్య, మిడిదొడ్డి కృష్ణమూర్తి, భవాని శాలివాహన సహకార సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్

నల్గొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

అగ్రకుల దురహంకారంతో బీసీ కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపెందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ ఆరు రోజుల క్రితం టికెట్ లేకుండా కుమ్మెర గ్రామంలోని మల్లన్న గుడిలోకి ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులైన గణేష్ చంద్రకళ మౌనికలపై ఆ గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి మరియు సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఇంకా



కొంతమంది రాయలేని భాషలో దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేసి మరియు రెండు నెలల పసి పాప ప్రాణాలు బలిగొన్న హంతకులను కఠినంగా శిక్షించి తక్షణమే బాధిత కుటుంబానికి భద్రత కల్పించి ప్రభుత్వ పరంగా యాభై లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, కొడదల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

### -ఏర్పాట్లు పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ చరమందరాజు

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**



హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు బుధవారం అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని లైసెన్స్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ బాబు తెలిపారు. మంగళవారం టౌన్ హాల్ లో కంటి వైద్యశిబిరం ఏర్పాట్లను కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ చరమందరాజు లు పరిశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సిమెంట్ పరిశ్రమల ట్రాన్స్ పోర్ట్, లారీ అసోసియేషన్, ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్, క్యాబ్ డ్రైవర్లు కు ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన సీనియర్ కంటి వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు కళ్ళ అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తడి,పొడి ఊసేలేదండి....!!

### -గ్రామీణులకు కరువైన అవగాహన

### -తయారు కాని కంపోస్టు ఎరువు

### -నూతన సర్పంచులపై ఆశలు

**నిడమనూరు,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):**

స్వచ్ఛ పల్లెకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అవసరమైన వనరులు సమకూరుస్తున్నాయి. గతంలో ఉన్న ప్రభుత్వం పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. షెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణం చేపట్టి అ ధికారులు తడి, పొడి చెత్త సేకరణకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ను కొనుగోలు చేశారు. కానీ ఆ ట్రాక్టర్లు చాలా కేంద్రాల్లో పని చేయడం లేదు. నిధులు లేక నిరుపయోగంగా మారాయి. మరికొన్ని చోట్ల రిపేరక్కు వచ్చాయి. ఉపాధి హామీ పథకం నిధులు రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షల వ్యయంతో ఈ షెడ్ల నిర్మాణం చేపట్టింది. అందులోనే ఒక భాగం ఎరువుల తయారీకి నిర్మించారు. సేకరించిన చెత్తను కంపోస్టు షెడ్డులో తడి చెత్తను ఎరువుగా మార్చి మొక్కలకు వినియోగించాలి. పొడి చెత్తను విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలి. కానీ ఈ నిబంధనలు క్షేత్రస్థాయిలో ఎక్కడ అమలు కావడం లేదు. మండలంలోని చాలా గ్రామాల్లో తడి,పొడి చెత్త వేరు చేయడం లేదు. డంపింగ్ యార్డుల్లో తగలబెడుతున్నారు. మరి కొన్ని గ్రామాల్లో నీటి కుంటల్లో పోస్తున్నారు.

**-సర్పంచులుదృష్టి సారించాలి....**

ఇటీవల బాధ్యతలు చేపట్టిన సర్పంచులు చెత్త సేకరణపై దృష్టి సారించాలి, వార్డుల్లో పర్యటించి మహిళలను చైతన్య పర్చాలి. తడి పొడి చెత్తను వేరువేరుగా ఇచ్చే విధంగా అవ గాహన కల్పించాలి. కుంటలు, శివారు ప్రాంతాల్లో వేయకుండా చర్యలు తీసుకోవాలి. నిరుపయోగంగా ఉంటున్న షెడ్లను వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా అవసరమైన ఏర్పాట్లు



చేయాలి. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

**-కరువైన అవగాహన**

తడి, పొడి చెత్త వేరువేరుగా ఇవ్వడానికి గతంలో ఇంటింటికీ రెండు డబ్బాలు ఇచ్చారు. కానీ గ్రామీణులకు అవ గాహన లోపంతో ఇళ్లల్లో వ్యర్థాలను వేరు చేయడం లేదు. చెత్తను అంతా కలిపే ఇస్తున్నారు. వేరు చేసి ఇవ్వాలని కూడా ఎవరూ చెప్పడం లేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు చేసేదేంలేక చెత్తను కంపోస్టు షెడ్డుకు తరలిం చకుండా కుంటల్లో, వాగుల్లో డంప్ చేస్తున్నారు.

**-చర్యలు తీసుకుంటాం - నిడమానూరు,ఎంపీడీవో, హిమబిందు**

గతంలో తడి, పొడి చెత్త సేకరణ కార్య క్రమం బాగా కొనసా గింది. కానీ రెండు, మూడేళ్ల నుంచి నిలిచిపోయినట్లు తెలిసింది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు ముందుగా ఈ విషయంపై అవగాహన కల్పిస్తామని నిడమానూరు,ఎంపీడీవో, హిమబిందు పేర్కొన్నారు. గ్రామీణులకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటాం.

# కుమ్మెర మల్లన్న జాతరలో పెత్తందార్ల దాడిని ఖండించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ అశోక్ నాయక్

**ఆలేరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లాలో కుమ్మెర గ్రామంలో శనివారంరోజు మల్లన్న జాతరలో తీవ్ర విషాదకర ఘటన జరిగింది ఈ ఘటన లో ఒక రజక కుటుంబానికి చెందిన వారిపై స్థానికంగా పెత్తందారులుగా వ్యవహరిస్తున్నటువంటి నిర్వాహకులు అదనపు డబ్బు చెల్లించాలని అడగగా ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన ఒక రజక కుటుంబం పై దాడి చేసారు. ఈ దాడిలో రెండు నెలల పసిపాప హత్యకు గురి కావడం జరిగింది. దేశంలో ఎన్ని చట్టాలు వచ్చినా ఎన్ని ప్రభుత్వాలు మారిన పేద, దళిత, గిరిజన సబ్బండ వర్గాల కుటుంబాలపై అగ్రవర్ణాల వారి అణచివేత జరుగుతూనే ఉంది కాబట్టి ఆ కుటుంబం పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిపై దాడికి సహకరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రజక సోదరులను కించపరచడం కులం పేరుతో దూషించడం లేదా వారి పట్ల వివక్ష చూపడం వంటి చర్యలు ూజ/ూ (ౌతీవజవత్‌అశీఅ శీట ఫ్‌తీశీఎ్‌ఱవం) ఫషీ



మరియు ూజ సెక్షన్ 153ు, 504, 506 కింద కేసు నమోదు చేయాలి. 2ూజ/ూ (ూూ) ూష్‌, 1989: ద్వారా రజకులు బీసీ వర్గానికి చెందినప్పటికీ వారిని కులం పేరుతో దూషించడం, సామాజిక బహిష్కరణ చేయడం వారి వృత్తిని అడ్డుకోవడం వంటివి చేయడం నేరం. ూజ 153ు: వర్గాల మధ్య ద్వేషాన్ని ప్రేరేపించడం. ూజ 504: శాంతికి భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా అవమానించడం. ూజ 506: నేరపూరితమైన బెదిరింపులు చేయడం. అలాగే ూజ సెక్షన్ 300, 302,304,307 ల కింద హత్యయత్నం కేసు నమోదు చేసి వారిపై దాడి చేసిన వారిని దాడికి సహకరించిన వారందరిని పెత్తందారులుగా వ్యవహరిస్తున్నటువంటి వారిని వారికి మద్దతుగా ఉన్నటువంటి వారందరిపై ూజ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారులను కోరారు.

# అభయాంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం

### అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 186వ మంగళవారం పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సుబ్బారావు, తూణం కృష్ణ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్,జూకూరి విజయ ,అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, బ్యాటరీ చారి, వీరేపల్లి రామారావు ,చందా నిర్మల, వివిఎన్ఎస్ కుమార్,అనిత, పవిత్ర, పెద్ది.శేషు వి. కృష్ణమూర్తి, పోతుగంటి శ్రీనివాసరావు, ప్రసాద్ , ఆకుల పుల్లారావు, బి ఎల్ ఎన్ రెడ్డి, మోహన్ రావు,విజయరెడ్డి,వెంకటేశ్వర్లు శిరీష ,సైదులు, సత్యనారాయణ, ఉప్పలవంచు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా జి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# కులోన్మాద వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బీజేవైఎం డిమాండ్

నాంపల్లి, ఫిబ్రవరి,24(ప్రజా జ్యోతి):నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు రోజుల కిందట రజక కుటుంబం పై జరిగిన దాడిని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి



సతీష్ తీవ్రంగా ఖండించారు. గుడిలోకి టికెట్ లేకుండా వెళ్లారని నెపంతో సర్పంచ్, నాయకులు దాడికి పాల్పడి రెండు నెలల పసిపాపను కాలుతో తన్ని చంపడం మహా పాపం అన్నారు.నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి భద్రత కల్పించి, నష్ట పరిహారం, వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ నీ కోరారు.

# కోదాడలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

## జాన్ గూటెన్ బర్గ్‌కు ఘన నివాళి

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**

ప్రపంచానికి అక్షర జ్ఞానాన్ని పంచేందుకు ప్రింటింగ్ ప్రెస్ యంత్రాన్ని కనిపెట్టిన జాన్ గూటెన్ బర్గ్ సేవలు చిరస్మరణీయమని కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ప్రింటర్స్ డే సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూటెన్ బర్గ్ చిత్రపటానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజ అభివృద్ధిలో ముద్రణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, కార్మికులు మరియు యజమానులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.ప్రింటింగ్ ప్రెస్



రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, కోశాధికారి చంద్రారెడ్డి, సంఘ సభ్యులు సాయి సిరి రమేష్, వెంకటేశ్వరరావు సుంకు శ్రీను, దాసరి శ్రీను, జీవన్, శరత్, సురేష్, సైదులు, కన్నయ్య, చారి,రమేష్, శన్ను తదితరులు పాల్గొన్నారు.

# భౌతికాయనికి ఎర్రజెండా కప్పి నివాలర్పించిన-సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్

**అడ్డగూడూరు ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)..**

ఈ రోజు అడ్డగుడూరు మండల కేంద్రంలో సీపీఎం సినీయర్ నాయకులు గూడెపు యల్లయ్య అనారోగ్య కారణంతో మరణించిన యల్లయ్య భౌతికాయని సందర్శించి భౌతికనిపై ఎర్రజెండా కప్పి నివాలర్పించడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సీపీఎం పార్టీలో ఒక నిఖార్సయిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగాఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూ కడదాకా కమ్యూనిస్టు జెండా విడవకుండా ఉన్నటువంటి నాయకుడు గూడెపు యల్లయ్య అన్ని కొనియాడారు,కుటుంబంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం గొప్ప విషయం అన్ని అన్నారు అలాంటి నాయకుడు మా నుండి భౌతికంగా దూరమైన అతని ఆశయాల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్



కుమార్, సీపీఎం మండల కమిటీ సభ్యులు శీలం శ్రీను,మాధను థామస్,వల్లంబళ్ల శ్రీనివాసరావు విజయ్,సానుభూతిపరులు చుక్క యాదగిరి,చుక్క అంజయ్య,తదితరులు పాల్గొన్నారు

# కోదాడ మున్సిపాలిటీపై నూతన పాలకవర్గం ముద్ర వేయాలి:

**పట్టణ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి**

**వారానికి రెండు రోజులే చెత్త సేకరణా? ఇది అన్యాయం!**

**చెరువు కట్టపై మద్యం బాటిళ్ల పగుళ్లు..**

**వాకర్స్ ప్రాణాలకు ముప్పు**

**తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి) :**

కోదాడ పురపాలక సంఘం నూతన పాలకవర్గం ఆర్భాటాలకు పోకుండా, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కోదాడ పట్టణ అభివృద్ధి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో మార్పు కనిపించాలని కోరారు.వార్డులలో పారిశుధ్య నిర్వహణ దారుణంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి కేవలం రెండు రోజులు మాత్రమే ఇళ్ల వద్ద చెత్త సేకరిస్తే, మిగిలిన రోజుల్లో ఆ చెత్త ఎక్కడికి పోవాలి? అని ప్రశ్నించారు. తక్షణమే చెత్త సేకరణ వాహనాల సంఖ్యను పెంచి, కనీసం రోజు విడిచి రోజైనా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని అరికట్టడంలో మున్సిపల్ యంత్రాంగం విఫలమైందని, దీనివల్ల డ్రైనేజీలు పూడిపోయి వర్షం వస్తే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని విమర్శించారు.



**భద్రత లేని 'పెద్ద చెరువు' కట్ట:**

పట్టణ ప్రజలకు ఏకైక ఆహ్లాదకర కేంద్రమైన పెద్ద చెరువు కట్టపై ఆకతాయిల ఆగడాలు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. రాత్రి సమయాల్లో అక్కడ మద్యం తాగి, ఖాళీ సీసాలను నడిచే దారిలోనే పగులగొడుతున్నారని, దీనివల్ల ఉదయం నడకకు వచ్చే వృద్ధులు, మహిళలు గాయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలిపోయిన వీధి దీపాలను మార్చకపోవడం వల్ల చీకటిని ఆసరాగా చేసుకుని దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వెంటనే కొత్త బల్బులను ఏర్పాటు చేయాలని సూచించారు.పట్టణంలోని ప్రధాన రహదారులపై పశువుల సంచారం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే ఇష్టారాజ్యంగా కడుతున్న ఫ్లెక్సీలు, బహిరంగ మాంసం విక్రయాలపై పాలకవర్గం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. ప్రజల పన్నులతో నడుస్తున్న మున్సిపాలిటీలో పాలకుల జవాబుదారీతనం ఉండాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని కొల్లు వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ గర్జన

**భువనగిరి ఖిల్లా మళ్లీ గులాబీ దే**

**కంచర్ల రామకృష్ణారెడ్డి**

**మోత్కూరు ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని దత్తప్పగూడెం గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మీడియాతో ఘాటుగా స్పందించారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "రైతు చెమట చిందిస్తేనే దేశం నిలుస్తుంది. అలాంటి రైతుకు సమయానికి యూరియా అందించలేని ప్రభుత్వం రైతు వ్యతిరేకం కాదా?" అంటూ ఆయన ప్రశ్నించారు. మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణాల ముందు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల కీలక దశలో ఎరువుల కొరత తలెత్తడం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు.



అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతు సమస్యలపై రాజకీయ లాభనష్టాలకతీతంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలపై కూడా ఆయన ధీమా వ్యక్తం చేశారు. "భువనగిరి కిల్లా పై మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. ప్రజలు ఎవరు రైతు పక్షమో, ఎవరు మాటలకే పరిమితమో బాగా తెలుసుకున్నారు" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, ప్రజల ఆశీర్వాదం తమతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నాయకులు తెలిపారు.

# ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేసిన సర్పంచ్ వీరేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి) : ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కంకణాలగూడెం గ్రామ సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్ విద్యార్థులను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామంలో మంగళవారం ఇంటర్మీడియట్ విద్యార్థులతో గ్రామ సర్పంచ్ సమావేశం నిర్వహించారు. వారికి పరీక్షలకు చెందిన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని, మంచి ఫలితాలు సాధించాలని, గ్రామానికి తల్లిదండ్రులకు పేరు




ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, వార్డు సభ్యులు గిరిబాబు, రాజేందర్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్తల కిషన్, ఎక్కులు మురుదొడ్డి అంజయ్య, శ్రీనివాస్, భాస్కర్ గుప్తా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ సుందరీకరణలో కఠిన చర్యలు -- మధు పార్క్ అపార్ట్‌మెంట్ స్వాధీనం ఖాయం.. ఆర్డీవో వెంకట్ రెడ్డి

**మోత్కూరు ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా భూసేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గేది లేదని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఉన్న నిర్మాణాలను చట్టప్రకారం స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని కిస్మత్‌పూర్, దర్గా ప్రాంతాల్లో మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ నోటిఫికేషన్లు ఇప్పటికే జారీ చేసినట్లు వెల్లడించారు. 500 మీటర్ల పరిధిలో ఉన్న నిర్మాణాలు అన్నింటినీ స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

మధు పార్క్ అపార్ట్‌మెంట్ బఫర్ జోన్ పరిధిలోనే ఉందని ఆర్డీవో వివరించారు. 2004లో ఈ అపార్ట్‌మెంట్ 12 మీటర్ల బఫర్ జోన్‌లో ఉండగా, 2012లో అది 50 మీటర్లకు విస్తరించిందని చెప్పారు. అప్పటి అధికారుల అనుమతులతోనే నిర్మాణం జరిగినా, ప్రస్తుత నిబంధనల ప్రకారం భూసేకరణ చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్కెట్ రేటు ప్రకారం యజమానులకు తగిన నష్టపరిహారం చెల్లించి మధు పార్క్ అపార్ట్‌మెంట్‌ను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇదే విధంగా బండ్లగూడ జాగీర్, ఉప్పరపల్లి ప్రాంతాల్లో కూడా నిర్మాణాలు స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు నగరాభివృద్ధికి కీలకమని, చట్టపరమైన ప్రక్రియలన్నీ పాటిస్తూ ముందుకు సాగుతున్నామని ఆర్డీవో వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# చేపూరి ముత్యం నిర్మల పెళ్లిరోజున అన్న దానం

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి ):**

నల్లగొండ చండూరు వాస్తవ్యులు చేపూరి ముత్యం,నిర్మల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమారులు చేపూరి శశికర్ ఆకాష్ మరియు కుటుంబ సభ్యుల చే అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిత్యం ఉచిత భోజనం మనం స్వచ్ఛంద సంస్థ లో 500రోజున నిరుపేదలకు నిస్సహాయ్యులకు బిక్షాటన చేసేవారికి బాటసారులకు అన్నదానం జరిపించారు.మనంలో చోళ్లేటి సాయిరాం తరుపున 6వ సారి అన్నదానం చెయ్యడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ముత్యం మాట్లాడుతూ నా యొక్క ప్రతి ముఖ్యమైన రోజులని ప్రతి చోట నిరుపేదల ఆకలి తీర్చటానికే మాత్రమే ఇష్టపడతాను.ఈ సృష్టిలో ఆకలి కీ మించిన లోటు ఇంకోటి ఉండదు అని నమ్మే వ్యక్తి నీ. ప్రతివక్కరు ఆకలితో ఉండకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో నానమ్మ భవాని, అమ్మమ్మ రాజేశ్వరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ఉచిత వీడియో పాఠాలు

### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### – మండల విద్యాశాఖాధికారి పస్నూరి ప్రభాకర్

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ విద్యా అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ముక్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్--టీచర్స్ సమావేశం (పీటీఎం) కార్యక్రమంలో విద్యార్థుల కోసం ఉచిత వీడియో క్లాస్‌లను అందించే ప్రత్యేక అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పస్నూరి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై అప్లికేషన్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ఎప్పుడైనా, ఎక్కడైనా వీడియో పాఠాలను వీక్షించి నేర్చుకునే విధంగా రూపొందించిన ఈ ఉచిత అప్లికేషన్‌కు కావలసిన ఆర్థిక సహకారాన్ని మాజీ కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి అందించారు. గ్రామం కోసం, పాఠశాల విద్యా అభివృద్ధి కోసం ఎలాంటి భేషజాలు లేకుండా కలసికట్టుగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఇటీవల ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, కొండమడుగు ఏల్లస్వామి, చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కుక్కలి జగన్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మండల విద్యాధికారి పస్నూరి ప్రభాకర్, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధిక విద్యార్హతలు కలిగి ఉండి నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల్లో జవాబుదారితనం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరుకావడం ఆనందంగా ఉందని, ఈ చైతన్యం కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురిని సన్మానించారు. హెడ్‌మాస్టర్ పంతులు మధుబాబు మాట్లాడుతూ, వచ్చే విద్యాసంవత్సరంలో మరింత మంది విద్యార్థుల చేరిక జరగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సంగీత లక్ష్మి, కరుణ మేరీ, రేణుక, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అక్రమ బర్రెల రవాణాకు అడ్డుకట్టు



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):**

అక్రమంగా బర్రెలను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని కొండమల్లేపల్లి పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి పట్టుకున్నారు. మంగళవారం ఉదయం కొండమల్లేపల్లి మీదుగా హైదరాబాద్‌కు సుమారు 20 బర్రెలను తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంపై పోలీసులు వెంటనే స్పందించారు. ఎస్సై అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డుపై నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద డీసీఎంను ఆపి తనిఖీ చేశారు. వాహనంలో బర్రెలను తాళ్లతో బిగిగా కట్టివేసి, నీరు,ఆహారం ఇవ్వకుండా ఒకదాని మీద ఒకటి కుక్కి క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. జంతువుల పట్ల నిర్దయగా వ్యవహరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు. పోలీసుల సమయోచిత చర్యతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడినట్లు స్థానికులు అభినందించారు.

# కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో యువకుడు మృతి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన దిమ్మెలపై కూర్చున్న యువకుడిని అతివేగంగా వచ్చిన ఎర్టిగా కారు ఢీకొనడంతో అతడు మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడవల్లి గ్రామానికి చెందిన షేక్ చాంద్ పాషా (30), తండ్రి వలీముహమ్మద్, రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో తెల్లవారుజామున 4 గంటల సమయంలో లేచి కాలకృత్యాలు ముగించుకున్నాడు. అనంతరం గ్రామంలోని బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న దిమ్మెలపై కూర్చొని పళ్లు తోముకుంటుండగా, కొండమల్లేపల్లి నుంచి నల్గొండ వైపు వెళ్తున్న ఎర్టిగా కారు ( టి జి 11 ఎ 4153 ) డ్రైవర్ అతివేగంతో చాంద్ పాషాను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో షేక్ చాంద్ పాషా గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడి తలకు, కడుపుకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.



రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో నల్గొండ ప్రభుత్వాసుపత్రికి మార్చగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడికి భార్య, నాలుగేళ్ల కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. గ్రామంలో ఈ ఘటన విషాదాన్ని మిగిల్చింది.

# రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**మల్లేపల్లి, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):**

మల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దేవరకొండ ప్రాంతంలోని ముత్యాలమ్మ బజార్‌కు చెందిన పులికర వెంకటయ్య (తండ్రి: మల్లయ్య) సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై కొండమల్లేపల్లికి పనిమీద వెళ్తుండగా, మార్గమధ్యంలోని బాపూజీనగర్ గ్రామం వద్ద అకస్మాత్తుగా ఒక కుక్క రోడ్డుపైకి వచ్చింది. దానిని తప్పించుకునే క్రమంలో వాహనం అదుపు తప్పి రోడ్డుపక్కనున్న డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటయ్యకు తల, చేతులు, కాళ్లపై తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. వెంటనే ఆయనను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం సుమారు నాలుగు గంటల ముప్పై నిమిషాలకు మృతి చెందారు. మృతుడి భార్య పులికర వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మల్లేపల్లి ఎస్.ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

# గ్రామపంచాయతీ ఆవరణలో పొంచి ఉన్న ప్రమాదం



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. అకాల వర్షం పడుతుండగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా,ఫిబ్రవరి24(ప్రజా జ్యోతి)**

మండలంలోని కాశివారిగూడెం మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు తరగతి గదిలో పాఠాలు బోధించగా మరికొందరు విద్యార్థులు అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. గ్రామ సర్పంచ్ గా షేక్ రిజ్వాన్ మండల విద్యాధికారిగా షేక్ ఆదామ్ పంచాయితీ కార్యదర్శిగా షేక్ రజియా, ప్రధానోపాధ్యాయులుగా షేక్ యాసీన్ పీఈటి షేక్ జునైద్ తదితరులు వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుర్రం ప్రభాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ షేక్ కరీమ్,ఉప సర్పంచ్ షేక్ ఇమామ్, ఉపాధ్యాయులు ఉప్పల రేణుక, యాస వసంత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బంజారాల అభ్యున్నతికి సేవాలాల్ కృషి ఎనలేనిది: ఎమ్మెల్సీ సత్యం

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

## జీవహింసకు, మద్యపానానికి వ్యతిరేకంగా పోరాడిన సేవాలాల్

## బంజారా ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు



**నాంపల్లి, ఫిబ్రవరి, 24 (ప్రజా జ్యోతి):**

బంజారా సమాజ ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు, సామాజిక సంఘ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు మునుగోడు నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం అధికారికంగా మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో చండూర్ ఆర్డీవో శ్రీదేవి పర్యవేక్షణలో భాగంగా, నాంపల్లి తహసీల్దార్ గూగులోతు దేవసింగ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి వనస్సం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావుడన్నారు. తిండికి లేకున్న ధర్మాన్ని వదలలేదు. సాంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన నిలిపిన సేవాలాల్ అన్నారు. మద్యపానానికి, జీవహింసకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. బంజారా సమాజంలో విద్యను ప్రోత్సహించడం ఆయన చేసిన ప్రధాన కృషిలో ఒకటి, సామాజిక దురాచారాలను నిర్మూలించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. మహిళలను సాధికారపరచడంలో సేవాలాల్ పాత్ర కీలకం. సేవాలాల్ జీవితం నేటి సమాజానికి ఎంతో ఆదర్శమన్నారు. సేవాలాల్ మహారాజ్ ఒక కులానికి చెందినవారు కాదు, ఆయన అహింసను, శాంతిని ప్రబోధించిన లోక కళ్యాణ కారకుడని ఆయన సేవలను కొనియాడారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ, పర్యావరణాన్ని కాపాడుకుంటూ, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలన్న ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. బంజారా ప్రజలు బంజారా వస్త్రధారణలతో, డిజె సప్పుళతో ఆటపాటలతో ర్యాలీ తీసుకుంటూ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంత్ సేవాలాల్ డాక్టర్ కల్కి భగవాన్, చంద్రు నాయక్, సంజీవ్ నాయక్, నందగోపాల్ నాయక్, చండూరు తహసీల్దార్ రమాకాంత్ శర్మ, నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ, మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్, చౌటుప్పల్ తహసీల్దార్ మీరాబాయి, ఘట్టుప్పల్ తహసీల్దార్ రాములు, నాంపల్లి పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మీ సైదులు, సంజీవ నాయక్, ఉప సర్పంచ్ యాదయ్య, సేవాలాల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించండి:

## ఇంటర్ విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు

**కోదాడ రూరల్.ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి ):**

ఈరోజు నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో కోదాడ నియోజకవర్గంలోని విద్యార్థినీ, విద్యార్థులకు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అనేది ఒక కీలకమైన మలుపు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ పరీక్షలు పునాది వంటివి. విద్యార్థులు గడిచిన ఏడాది కాలంగా పడిన శ్రమకు తగిన ఫలితాన్ని ఈ పరీక్షల్లో సాధించాలి. పట్టుదలతో చదివిన ప్రతి విద్యార్థికి ఖచ్చితంగా మంచి మార్కులు వస్తాయి అని ధీమా వ్యక్తం చేశారు.

**విద్యార్థులకు సూచనలు:**

ముఖ్యంగా ఈసారి ఇంటర్ బోర్డు కల్పించిన వెసులుబాటును విద్యార్థులు గమనించాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, అయితే 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ 9:05 గంటల వరకు అనుమతి ఉంటుందని ఇంటర్ బోర్డు ప్రకటించినట్లు ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ, ట్రాఫిక్ లేదా ఇతర ఇబ్బందులు కలగకుండా కనీసం 30 నిమిషాల ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా విద్యార్థులను అనుమతించాలని అధికారులు ఆదేశించారని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. పరీక్షల సమయంలో మానసిక ఆందోళన కలిగితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలి-మానస్ టోల్ ఫ్రీ: 14416 సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై మార్కుల కోసం మితిమీరిన ఒత్తిడి తీసుకురావద్దని, వారిని ప్రోత్సహించాలని హితవు పలికారు. కోదాడ నియోజకవర్గ విద్యార్థులందరూ అద్భుతమైన ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



# రెవెన్యూ అధికారుల నోటీస్ బోర్డు అంటే లెక్కేలేదు..?

### ప్రభుత్వ సీలింగ్ భూమిలో రోడ్డు వేసిన వెంచర్ యజమానులు

### సీలింగ్ భూమిలో నుంచి వెళ్లకుండా కందకం తవ్విన రెవెన్యూ అధికారులు

### హెచ్చరిక బోర్డు నాటినా కందకాన్ని పూడ్చి వేస్తున్న అగంతకులు

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)**

: ప్రభుత్వ సీలింగ్ భూమిలో నుంచి అక్రమంగా రోడ్డు వేయడంతో మండల రెవెన్యూ శాఖ రోడ్డుకు అడ్డంగా కందకం తవ్వి నోటీస్ బోర్డును ఏర్పాటు చేసినా అగంతకులు వాటిని పట్టించుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు నాటిన హెచ్చరిక బోర్డు ను చూసి





కూడా దానిని పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలం రాచకొండ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ సర్వే నెంబర్ 43/4 లో 15.09 ఎకరాల సీలింగ్ భూమి ఉన్నది. ఆ భూమి నుంచి కొందరు వెంచర్ యజమానులు రోడ్డు వేశారు. ఆ రోడ్డును అక్రమంగా వేసినట్టు గుర్తించిన రెవెన్యూ అధికారులు రోడ్డుకు అడ్డంగా కందకాన్ని తవ్వి పక్కన నోటీస్ బోర్డును నటించారు. ఈ భూమిలో నుంచి వెళ్లడం నిషేధమని ఇక్కడి నుంచి రోడ్డు లేదని హెచ్చరిక బోర్డులు వేశారు. ఎవరైనా రెవెన్యూ అధికారులు తీసిన కందకాన్ని మూసివేస్తే రెవెన్యూ చట్టం సెక్షన్ 447 ఓటి ఐపీసీ ప్రకారం శిక్షర్హులవుతారని సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ పేరుతో హెచ్చరిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. కానీ గుర్తు తెలియని అదంతాకులు రాత్రి వేళలో రెవెన్యూ అధికారులు తీసిన కందకాన్ని పూడ్చివేస్తున్నారు. ఇలా ఇప్పటికీ మూడుసార్లు రెవెన్యూ అధికారులు తీసిన గోతులను పూడ్చివేసి రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ సీలింగ్ భూమిలో నుంచి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను వెంచర్లు వేసిన నిర్వాహకులే పూడ్చివేస్తున్నారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడడానికి చేస్తున్న ప్రయత్నాలను వెంచర్ల యజమానులు విఫలం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### కందకాని పూడుస్తున్నారు:

### ఆర్ ఐ కట్ట పాండు

ఈ విషయమై రెవెన్యూ అధికారి కట్ట పాండు మాట్లాడుతూ తాము తీసిన కందకాన్ని పూడ్చివేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, రాత్రి వేళలో ఎవరో గుర్తు తెలియని అగంతకులు కందకాన్ని పూడ్చి వేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సీలింగ్ భూమిలో నుంచి రోడ్డు వేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. ఈ విషయాన్ని పై అధికారులకు వివరించినట్లు తెలిపారు.

# పెద్దాపురం సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కు ఘన సన్మానం



నాంపల్లి,ఫిబ్రవరి,24(ప్రజాజ్యోతి):మండలంలోని పెద్దాపురం గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ ఇరవై ఏళ్ల పాటు ఆబ్కారీ డిపార్ట్ మెంట్ లో విధులు నిర్వహించినారు. ఉద్యోగం సైతం వదులుకొని ప్రజా సమాజ సేవకోసం సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ కి పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీమ్ తెలంగాణ స్టేట్ టాస్క్ ఫోర్స్ ఆబ్కారీ ఎస్పి నంద్యాల అంజిరెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్, సిఐ సాయికిరణ్ రెడ్డి, ఎస్ఐ భరత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, యాదగిరి రాజ్, ఆనంద్, కానిస్టేబుల్ రజినీకాంత్, ముఖేష్, అశ్విన్, మహేష్ ప్రభు, శ్రావణి, పాల్గొన్నారు.

# ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదన్నదే ఎమ్మెల్యే లక్ష్యం: సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్.

**మునుగోడు, ఫిబ్రవరి,24,( ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదన్నదే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్ మంగళవారం మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కండ్ల అద్దాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మండల, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వృద్ధులకు అర్హులైన వారికి కండ్ల అద్దాలు పంపడం జరిగింది. ఇట్టి అద్దాలను లబ్ధిదారులకు ఈరోజు మన గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందుగుల నరసమ్మ యాదయ్య, వార్డు సభ్యులు



జాజుల నాగమ్మ శంకరయ్య, పంతంగి నరసింహ, మేడి మౌనిక నరేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముంత యాదగిరి, ఆశ వర్కర్ నకిరకంటి లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పగిళ్ల సైదులు, సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్, గ్రామస్తులు ముంత లక్ష్మయ్య, ముంత కృష్ణయ్య, జాజుల మారయ్య, నాతి నరసింహ, ముంత బిక్షం, పంతంగి వెంకన్న, జాజుల రవి, ముంత స్వామి, ముంత మహేష్, ముంత రవీందర్, ముంత బిక్షం, పగిళ్ల సత్తయ్య, పగిళ్ల వెంకటయ్య, జాజుల కృష్ణయ్య, ముంత లింగస్వామి, పగిళ్ల నరసింహ, పగిళ్ల మహేందర్, ముంత మారయ్య, పులేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మృతి ఘటనపై "పోచంపల్లిలో ఆందోళన"

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

పోచంపల్లి మండల, పట్టణ రజక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం హోరెత్తించారు. నగరకర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో కుల వివక్షతో నిరుపేద కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం దారుణమని నాయకులు పేర్కొన్నారు. దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, అధికారులు రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా నిష్పాక్షికంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసనకు ఎమ్మార్పీఎస్, సీపీఎం, న్యూడెమోక్రసీ మరియు ఇతర బీసీ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పోచంపల్లి మండల రజక సంఘం అధ్యక్షుడు ఐతరాజు బిక్షపతి, పట్టణ అధ్యక్షుడు చేరాల నరసింహ, గౌరవ అధ్యక్షుడు చేరాల ప్రకాష్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్లస్వామి, మండల ఉపాధ్యక్షుడు చేరాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి లింగాల మధు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పాముకుంట్ల బసవయ్య, కొమ్ము లక్ష్మణ్, పోతగళ్ల శ్రీను, సిపిఎం న్యూ డెమోక్రసీ నాయకులు శివ సహా పలువురు హాజరయ్యారు.



# రెవెన్యూ సంఘాల హర్షం -- సీఎం కు కృతజ్ఞతలు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ) :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంఘ ప్రతినిధులు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డి, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్వోల సంఘం అధ్యక్షుడు రాము తదితరులు పాల్గొన్నారు. హెల్త్ కార్డుల అమలుతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి ..

**రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్.**





నల్గొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి మరియు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఎస్‌డీసి , ఆర్ ఉ ఆర్, ల్యాండ్ అక్విజిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులలో పురోగతి తీసుకురావాలన్నారు. విభాగాల వారీగా సమీక్షించిన ఆయన, భూసేకరణ, పునరావాసం (ఆర్ ఉ ఆర్), పరిహారం చెల్లింపులు తదితర అంశాలలో ఉన్న పెండింగ్ విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిబంధనల ప్రకారం రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రాజక్టులు పూర్తి అయితే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్డీవోలు, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా 17వ వార్డు కౌన్సిలర్.దుప్పట్ల పంపిణీ

**పేద వృద్ధులకు దుప్పట్లు పంచిన కౌన్సిలర్ నరసయ్య దంపతులు**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ 17వ వార్డు కౌన్సిలర్ యలమందల నరసయ్య, లక్ష్మి దంపతులు వృద్ధులకు అండగా నిలిచారు. మంగళవారం వార్డు పరిధిలోని నిరుపేద వృద్ధులకు చలి నుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజల సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యతని, పేదలకు సేవ చేయడంలో కలిగే తృప్తి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా తమను ఎన్నుకున్న ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, రాంబాబు, రవి, కాశీం, నరసింహారావు, చందు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి అగ్రకుల కిరాతకులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి

**ఆలేరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి**

నగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో రజక కుటుంబం పై దాడి చేసి రెండేళ్ల పసిపాపను హత్య చేసిన గ్రామ సర్పంచ్ తో పాటు రెడ్డి అగ్రకుల కిరాతకులను





పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించి సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగీ స్వామి, మండల అధ్యక్షుడు ముదపక కృష్ణ, పీటర్ బాబు, ముద్దేపాక రత్నాకర్, శ్రీను సామ్సోల్, జీవన్ ,వేణు ,బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్... వైస్ చైర్మన్ మల్లికార్జున రావు**





**హుజుర్నగర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసు వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ అన్నారు. పట్టణంలోని గోవిందాపురం గల ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వార్డులలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రగతి సాధిస్తామని వెల్లడించారు. వీధి దీపాల ఏర్పాటు డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల ఏర్పాటు చేస్తామన్నారు. పారిశుద్ధ్య నిర్మూలనకు చర్యలు తీసుకుంటామన్నారు కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసు, కౌన్సిలర్లు ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు కుట్టు మిషన్, నిత్యవసర సరుకులు అందుచేత

**హుజూర్ గర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిబాబా కళ్యాణమండపం నందు దాత ఊరే వెంకయ్య ఇందిర , తమ్మన సుజాత నాగేశ్వరరావు సహకారంతో 7000/- రూ విలువ గల కుట్టు మిషన్ పేద కుటుంబానికి చెందిన కాకి హరిప్రియ కు, 25 కేజీలు బియ్యము, కూరగాయలు నరసింహులు కు అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు(కొండలు), ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాళంగి నరసింహారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల, కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి , సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు త్రిపురమళ్ళ అంజయ్య, కామిశెట్టి శేఖర్, ఉప్పలంచు సతీష్, బురుగు శ్రీనివాసరావు, చేపూరి అనంత రాములు, నరసింహారావు, దయాకర్, ప్రవీణ్, పెండ్యాల నాని, మట్టపల్లి శ్రీమన్నారాయణ, బొగ్గవరపు రాదా, గర్నె శ్రీనివాసరావు, శ్రీదేవి, వీరవెల్లి పద్మావతి పాల్గొన్నారు.



# బ్యాంకులో 9 తులాల బంగారం చోరీ

బ్యాగు పక్కన పెట్టి నీళ్లు తాగేలోపే మాయం

కేసు నమోదు చేసిన విజయపురి టౌన్ ఎస్సై ముత్తయ్య




నాగార్జున సాగర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి

బ్యాంకుకు వచ్చిన ఓ మహిళా ఖాతాదారు రాలిని ఆసరాగా చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి భారీ చోరీకి పాల్పడ్డాడు.కళ్లముందే ఉన్న బ్యాగులోని 9 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు, ఈ సంఘటన స్థానిక పైలాన్ కాలనీ స్టేట్ బ్యాంక్ లో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాలు ప్రకారం పైలాన్ కాలనీకి చెందిన కొమ్ము రాహెల్ కుమారి తన వద్ద ఉన్న 9 తులాల బంగారాని బ్యాంకు లోన్ కొరకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆమె పైలాన్ ఎస్బీఐ చేరుకున్నారు బ్యాంకు లోపల తన వెంట తెచ్చుకున్న నగలున్న బ్యాగును పక్కన పెట్టి,నీళ్ల తాగడానికి వెళ్లారు.కేవలం కొన్ని నిమిషాల వ్యవధిలో తిరిగి వచ్చి చూసేసరికి బ్యాగులో ఉండాల్సిన 9 తులాల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి.నగలు కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి బాధితురాలు కుమారి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని బ్యాంకులోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి రాహెల్ కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై తెలిపారు

# గ్రామాభివృద్ధి సర్పంచుల పైన ఆధారపడి ఉంటుంది



గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సర్పంచులు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ







నల్గొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

గ్రామాభివృద్ధి సర్పంచుల పైన ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులా ముందుకెళ్ళినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, అది సర్పంచులపై ఆధారపడి ఉంటుందని కలెక్టర్ అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సర్పంచులు కృషి చేయాలని చెప్పారు. సర్పంచులు చట్టాలు, హక్కులు, బాధ్యతలతో పాటు, ప్రభుత్వ అమలు చేసే అన్ని పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తెలియని అంశాలను నేర్చుకోవాలని, నేర్చుకోవడం ద్వారానే అన్ని అంశాలలో ముందు ఉండవచ్చని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని చెప్పారు. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో రానున్న కాలం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైనే ఆధారపడి ఉంటుందని, అందువల్ల దానికి తగ్గట్టుగా నేర్చుకుని ముందుకెళ్లడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. సర్పంచులు గ్రామాలలో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తీర్చినట్లయితే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఇది అధికారులకు కూడా వర్తిస్తుంది అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం -- ఉత్తమ్

రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన

సెప్టెంబర్ నాటికి పూర్తి -- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

చింతలపాలెం, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో రూ.394 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన మంత్రి పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో ఈ ప్రాంతానికి రాకపోకలు సైతం కష్టంగా ఉండేవని గుర్తుచేశారు. గతంలో చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా దొండపాడు గ్రామానికి సాగునీరు అందించగలిగామని తెలిపారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా పంట పొలాలకు నిరంతర సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రూ.394 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసి సుమారు 14 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పనులు వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం అవసరమని స్పష్టం చేశారు. ఓట్ల సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదని వ్యాఖ్యానిస్తూ, భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకురావాలంటే ప్రజలు అభివృద్ధి పట్ల కట్టుబడి ఉన్న నాయకత్వాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఇక శివగంగ లిఫ్ట్ వద్ద కాపర్ వైర్ చోరీ జరిగినట్లు కొంతమంది రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి, అక్కడే ఉన్న డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకోవాలని ఆదేశించారు. భద్రతా లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ లిఫ్ట్ వద్ద విధుల్లో ఉన్న గార్డును వెంటనే తొలగించాలని సూచించారు. లిఫ్ట్ వ్యవస్థల సంరక్షణలో రైతులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో కమిటీ ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో సీఈ రమేష్ బాబు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ కిషోర్, ఏఈ శ్రీనివాస్, తహసీల్దార్ సూరయ్య, ఎస్సై సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చిలకల శ్రీనివాస్ రెడ్డి, దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య, కొండపల్లి సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కనుముక్కులలో తిరు కళ్యాణ మహోత్సవం

భక్తిభావం, దైవచింతన అలవర్చుకోవాలి

- సినీనటుడు శివాజీ





**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం హోమం, బలిహరణం, శ్రీ సూక్త హవనం, పూర్ణాహుతి నిర్వహించగా, అనంతరం శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. తిరు కళ్యాణ వేడుకలో బంగారు మంగళసూత్రాలు, ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్, సినీనటుడు శివాజీ, సర్పంచ్ చుక్క శోభ శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీనటుడు శివాజీ మాట్లాడుతూ భక్తిభావం, దైవచింతన ప్రతి ఒక్కరిలో పెంపొందాలని, ధార్మిక కార్యక్రమాలు సమాజానికి ఆధ్యాత్మిక బలం ఇస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

### నేడు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య, అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

చింతలపాలెం, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి, అంకమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నేడు కన్నుల పండుగగా జరగనుంది. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన జలబిందెల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బిందెలలో జలాలను మోసుకుంటూ శోభాయాత్రగా దేవాలయానికి చేరుకున్నారు. గ్రామ వీధులంతా భక్తి గీతాలు, మంగళ వాయిద్యాలతో మార్మోగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ జలబిందెల కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేవాలయ ప్రతిష్ట మహోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకుల హర్షం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు,పెన్షనర్లకు నగదు రహిత వైద్య సౌకర్యం,జీవిత బీమా సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం ఆ సంఘ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలతో పాటు పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు.ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,ప్రధాన కార్యదర్శి దండ శ్యామ్ సుందర్ రెడ్డి,కోశాధికారి ఎస్ఏ హమీద్ ఖాన్,ఎస్.నాగేశ్వరరావు, శనగల యాదగిరి, పులుసు పిచ్చయ్య,సుధాకర్, కృష్ణారెడ్డి, వీరయ్య,సత్తయ్య,సోమేశ్వరరావు,లక్ష్మీకాంతరెడ్డి,కృపాకర్ రెడ్డి,పుల్లయ్య,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 విజేతలను అభినందించిన ఎస్పీ

### జాతీయ స్థాయి పోటీల్లో కూడా మరింత ప్రతిభ కనబరచాలి

### జిల్లా పోలీస్ శాఖకు మరింత గౌరవం తీసుకువచ్చారు

### జిల్లా ఎస్పి ఎస్పీ శరత్ చంద్ర పవార్





**నల్గొండ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)**

తెలం గాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026లో మెడల్స్ సాధించిన సిబ్బందిని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 పోటీలు ఫిబ్రవరి 16 నుండి 21 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మరియు సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ క్రీడా పోటీలలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో మెడల్స్ సాధించి జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నీ నల్లగొండ జిల్లా ఎస్పీ మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందిస్తూ, వారికి మెడల్స్ అందజేశారు. విధులతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపుతూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తు లో జాతీయ స్థాయి పోటీల్లో కూడా మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. యాదాద్రి జోన్-వి పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన సి బ్బంది ఈ క్రీడా పోటీలలో పాల్గొని పలు మెడల్స్ సాధించడం విశేషం. ఈ కార్య క్రమంలో ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసు లు, సీఐలు రాము, ఆదిరెడ్డి, నాగరాజు, ఆర్.ఐలు శ్రీని వాస్, సంతోష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 48 వ డివిజన్ కార్పొరేటర్ యామ కవితకు ఘన సన్మానం

**నల్లగొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

ఇటీవల నల్లగొండ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికలలో 48 వ డివిజన్ నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన యామా కవిత దయాకర్ ను సోమవారం రాత్రి 48వ డివిజన్ కనకదుర్గ వీధికి చెందిన ప్రజలు స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆత్మీయ సన్మాన సత్కారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ వీధి ప్రజలు యమ కవితా దయాకర్ దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కవితా రాణి మాట్లాడుతూ.. వార్డుకు సంబంధించిన ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు,కనకదుర్గ ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు, అలాగే డివిజన్లో మురికి కాలువలు, వీధి దీపాలు, తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు, తనపై నమ్మకం ఉంచి తనను భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలుపుతూ డివిజన్ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, కనకదుర్గ వీధి ముఖ్య నాయకులు, కలశం అశోక్ సకినాల వెంకన్న, ఆకవరం రాజు,నాయిని ప్రసాద్, గడగోసు విజయ్,పోలాగోని హరికృష్ణ, అన్న భీమోజు ప్రవీణ్ కుమార్, సోమచంద్రశేఖర్.మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మదర్ డైరీ అభివృద్ధికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆలేరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి

మదర్ డైరీ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో మదర్ డైరీ పాలకవర్గం వారితో భేటీ అయి నార్మల్ మదర్ డైరీ సంస్థ ప్రస్తుత స్థితిగతులను వారికి వివరించారు. సందర్భంగా సంస్థ నిర్వాహన రైతులతో అనుసంధానం పాలు సేకరణ వ్యవస్థ ఉత్పత్తుల విస్తరణ మార్కెటింగ్ వివరాలు భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై చర్చ మాట్లాడారు. మదర్ డేరికి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వదిన గొంతు కోసిన మరిది

## పాలడుగు గ్రామంలో దారుణ ఘటన

మోత్కూరు ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పరిధిలోని పాలడుగు గ్రామంలో భూమి వివాదం ఘర్షణకు దారి తీసి దారుణ ఘటన చోటుచేసుకుంది. వదిన గొంతు కోసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామంలో ఇటీవల కుటుంబ పెద్ద అయిన అన్న మృతి చెందడంతో ఆస్తి, భూమి పంచాయతీ విషయంలో కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు నెలకొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వ్యవసాయ బావి వద్ద జరిగిన వాగ్వాదం తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆగ్రహంతో మరిది వదినపై దాడి చేసి గొంతు కోసినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మహిళను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించినట్లు సమాచారం. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు రావాల్సి ఉంది.



# ఉగాది నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్





కలెక్టరేట్ ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో ఉగాది నాటికి ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్ అన్నారు.జిల్లాలో స్లాబు,తుది దశలో ఉన్న 2700 ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇళ్లపై జిల్లా



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో స్లాబ్ దశలో, సగం వరకు పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి ఉగాది నాటికీ లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని సూచించారు.పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో పెండింగ్ పనులైన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటి, డ్రింకింగ్ వాటర్ మొదలైన పనులను పూర్తిచేయాలని తెలిపారు.అనంతరం గుంపుల, సూర్యాపేట మండలంలోని కేసారంలో గల ఫేస్ వన్, ఫేస్ టూ ఇందిరమ్మ ఇండ్ల బ్లాకులను హౌసింగ్ ఎండి గౌతమ్, కలెక్టర్ తో కలిసి సందర్శించి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని అన్నారు.,డ్రైనేజీ వ్యవస్థను, అంతర్గత రోడ్లను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు సంబంధిత లబ్ధిదారులతో కూడా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సూర్యాపేట తహసిల్దార్ కృష్ణయ్య, హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నందికొండ లో 15 కోట్లతో పట్టణ రోడ్ల నిర్మాణానికి ఏర్పాట్లు

త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభం

12 వార్డుల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికలు

సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి

నందికొండ మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి తనదైన శైలిలో అభివృద్ధి పనులను పరిశీలించారు,మున్సిపల్ ఎన్నికల ముందే పట్టణ అభివృద్ధి కోసం రూ.15 కోట్ల భారీ నిధులు మంజూరు కావడంతో,ఇప్పుడు ఆ నిధులను క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసేలా స్వయంగా రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయి పర్యటన సమస్యల గుర్తింపుమంగళవారం నందికొండ పట్టణంలోని 12 వార్డులలో కర్నాటి లింగారెడ్డి నందికొండ మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు,దశాబ్దాల కాలంగా మరమ్మతులకు నోచుకోని రోడ్లను పరిశీలించి,వాటి స్థానంలో నూతన రోడ్ల నిర్మాణానికి పక్కా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ ఏఈ సురేష్‌ను ఆదేశించారు ,ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.మంజూరైన 15 కోట్ల నిధులకు సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పారదర్శకంగా,నాణ్యతతో కూడిన పనులు జరిగేలా టెండర్ల ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. నాయకత్వ అభివృద్ధికి లింగారెడ్డి పర్యటనతో స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.ఎన్నికలకు ముందే భారీ నిధులు తీసుకురావడమే కాకుండా,వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా అధికారులకు దిశానిర్దేశం చేయడం అభివృద్ధి కాంక్షకు నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు.అధికారులకు మరియు కౌన్సిలర్లకు మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ,నందికొండ ముఖచిత్రాన్ని మార్చేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు,నాయకులు వార్డు ప్రజలు పాల్గొని తమ సమస్యలను లింగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.



# ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



చిట్యాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): తిరుమలగిరి కి చెందిన ఫోటోగ్రాఫర్ మధుపై మద్యం మత్తులో దాడి చేసి కెమెరాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని చిట్యాల మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవనబోయిన సైదులు ఆధ్వర్యంలో చిట్యాల ఎస్సై రవికుమార్ కు పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పా సుకేందర్ రెడ్డి, ఆవుల ఆనంద్,చొప్పరి లింగస్వామి, సిలువేరి కృష్ణ,నూనె యాదగిరి, చిర్రబోయిన రవి, గంజి వేణు,గుండాల లింగస్వామి,ఎద్దు శేఖర్, జట్టంగి శేఖర్, అవిశెట్టి మల్లేష్, శ్రీకాంత్, శ్రీధర్,బేక్కంటి సతీష్, మునగాల శ్రీకాంత్, శ్రీరామోజు నరేష్, చిరబోయిన రమేష్, పంగరేక్క ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల పట్టణ రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులు ఏనుగు అంజిరెడ్డి,



అధ్యక్షులుగా కోమటిరెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు చొప్పరి మల్లేశం, గుమ్మి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జిట్టా బొందయ్య, సహాయ కార్యదర్శి ఆగు వెంకన్న, బూడిద లింగస్వామి, కోశాధికారి ఎల్ల మల్లేశం, కార్యవర్గ సభ్యులు నారబోయిన శ్రీనివాస్, జిట్టా రాజయ్య,విట్టల్ రెడ్డి, చిరబోయిన నరసింహ, కొంతం సత్తిరెడ్డి, ఏర్పుల స్వామి, రెముడల యాదయ్య, ఎడ్ల మహలింగం, రెముడల శ్రీశైలం నల్ల మహేందర్రెడ్డి, రావుల మల్లారెడ్డి, చిరుబోయిన రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

## బాధితురాలకు న్యాయం జరగాలి

చిట్యాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోనీ శివనేనిగూడెం కు చెందిన రుద్రవం పిచ్చమ్మ అనే మహిళ కు ఆదివారం నాడు అదే గ్రామానికి చెందిన నాగిళ్ల యాదయ్య ద్విచక్ర వాహనం ఆజాగ్రత్తగా నడిపి మహిళను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు కావడం తో గాంధీ ఆసుపత్రి చికిత్స పొందుతూ ఉంది. ప్రమాదం జరిగి మూడు రోజులు కావస్తున్నప్పటికీ  అయిపోయిన ఆమె బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో బాధితురాలు తరపున బంధువులు మంగళవారం నాడు జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఇప్పటివరకు  పోలీసులు ప్రమాదానికి కారణమైన వ్యక్తిని విచారించకపోవడం పోలీసుల నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందని అన్నారు. వెంటనే నిందితునిపై కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# పార్టీలకతీతంగా కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధి

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో..

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులకు గణ సన్మానం

### మంత్రి కోమటిరెడ్డి సహకారంతో నల్లగొండ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తా







**నల్గొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీల కతీతంగా అన్ని డివిజన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని,నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లోని బిటిఎస్ దుర్గా కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను మరియు స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి గణేష్, 22వ డివిజన్ కార్పొరేటర్ అమీనా ఫర్హానా సమద్ దంపతులను అంబేద్కర్ భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు నెలలో డివిజన్లోని అన్ని కాలనీలకు 24 గంటలు తాగునీరు సరఫరా అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కాలనీకి సంబంధించి కలెక్టరేట్ సమీపంలో ఉన్న స్మశాన వాటికకు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు.  డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి, స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా, గ్రీన్ సిటీగా అభివృద్ధి చేసుకొని ఇతర కార్పొరేషన్లకు ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో నీరుడు వెంకట్ రాములు, రావిరాల అంజయ్య, ఎంవిఎల్ వెంకట్రావు, నామ చిన వెంకట్ రాములు, లింగం పిచ్చయ్య, నామ పరమేశ్వర్, ఈసారపు కృష్ణమూర్తి, రావిరాల రామలచ్చయ్య, ఈసారపు నరసింహరాజు, కాటిక వెంకటేశ్వర్లు, ముత్యాల సర్వయ్య,అద్దంకి రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ గడ్డం సోమనర్సయ్య మరియు వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నలను 10వ వార్డు ధర్మపురం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు

**మోత్కూరు ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం సోమనర్సయ్య మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే తమ బలం అని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇస్తూ రహదారులు, కాల్వలు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం వంటి అంశాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ, 10వ వార్డు ధర్మపురం కాంగ్రెస్ నాయకుల ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.





# మున్సిపాలిటీ పరిధి లోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపల్ పరిధి కి సంబంధించిన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా అని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ వేదాంత భజన మందిరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో 39 వ వార్డు కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ,సందీప్,23 వ వార్డు





కౌన్సిలర్ వల్దసు లక్ష్మి,శ్రీను(రెబల్) తో పాటు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 24వ వార్షికోత్సవం సందర్భంగా ఈ దేవాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.అనంతరం ప్రధాన అర్చకులు సింగరాచార్యులు మాట్లాడుతూ.24వ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసిన అతిధులకు శేష వస్త్రాలతో చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు.అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్,సామ అశోక్,సుమన్,అర్చకులు రాఘవాచార్యులు,రాచకొండ శ్రీనివాస్,జూలకంటి నాగరాజ్,ధనంజయ,రవి,వీరవెల్లి రామ్మూర్తి, బజ్జూరి శ్రీనివాస్, శీల శంకర్, సత్యనారాయణ, వెంపటి నరేష్, రాచర్ల ప్రేమ్ లత, నకిరేకంటి హేమలత,గోదాదేవి పాల్గొన్నారు.

# మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు

**6వ డివిజన్ కార్పొరేటర్ కుందూరు దీపిక ప్రవీణ్**



**నల్గొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన 6వ డివిజన్ కార్పొరేటర్ కుందూరు దీపిక ప్రవీణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీలకతీతంగా అన్ని డివిజన్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పేర్కొనడం.పట్ల కందూరి దీపిక ప్రవీణ్ మరియు ఆరో డివిజన్ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# మొబైల్ పోయినా కంగారు పడొద్దు

**జిల్లా అదనపు ఎస్పీ రమేష్**

**ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాదు**

**60 మొబైల్స్ ను నల్లగొండ బాధితులకు అందజేసిన**

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**




నేటి ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాదని అది ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత సమాచారం మరియు ఆర్థిక లావాదేవీలకు కీలకమైన వనరు అని అదనపు ఎస్పి జి రమేష్ పేర్కొన్నారు.ఫోన్ పోగొట్టుకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 60మంది బాధితులకు మొబైల్స్ రికవరీ చేసి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితులు ఫోన్లు పోతే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని అన్నారు. దీనివల్ల ఫోన్ దుర్వినియోగం కాకుండా బ్లాక్ చేయడంతో పాటు, దానిని త్వరగా కనిపెట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. అపరిచిత వ్యక్తుల నుంచి సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు బిల్లులు, బాక్సులను తప్పనిసరిగా తనిఖీ చేయాలని తెలిపారు. ఫోన్లలో వ్యక్తిగత ఫొటోలు, బ్యాంకింగ్ వివరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న, చోరీకి గురైన సుమారు 60మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం సీఈఐఆర్ పోర్టల్, ఐఎంఈఐ ట్రాకింగ్ సహాయంతో పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారని చెప్పారు. వన్ టౌన్ సిబ్బంది సత్యనారాయణ, ఐటీ కోర్ టీం సమన్వయంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఫోన్లను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో కె.శివరాం రెడ్డి, వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి,ఎస్సైలు గోపాల్ రావు, వెంకట నారాయణ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ మధుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఫోటోగ్రాఫర్ మధు పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ**



నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్ నందు నిరసన

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మన నల్లగొండ పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి, ఫోటోగ్రాఫర్ మధుకు న్యాయం జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్పీ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి దాసపత్రి జనార్ధన్ మాట్లాడుతూ..నిన్న తిరుమలగిరి మండలం అల్వాల్ ఎక్స్ రోడ్డు నందుగల ఓ ఫంక్షన్ హాల్ లో నూతన పట్టువసలంకరణ ఫంక్షన్లో, ఫోటోగ్రాఫర్ పై దాడి జరగటం దురదృష్టకరమని, ఫోటోగ్రాఫర్ పై ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో అతని పైన భౌతిక దాడి చేసి , అతని ఫోటో కెమెరాను పగలగొట్టడం హేయమైన చర్య అని, సదరు వ్యక్తుల పై తగు చర్యలు తీసుకొని,ఫోటోగ్రాఫర్ కు మరో కొత్త కెమెరాని అందించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంధం రూపేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్ మధు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఫోటోగ్రాఫర్ మధుకు న్యాయం జరిగేంత వరకు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ వెన్నుదన్నుగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షించాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో నల్గొండ పట్టణ అసోసియేషన్ కోశాధికారి పెరిక నాగరాజు, గౌరవ సలహాదారుడు సామనబోయిన రాము, కార్యనిర్వాహక కార్యదర్శి కలగోని ధనుంజయ గౌడ్, కార్యవర్గ సభ్యులు ముచ్చర్ల విజయ్ కుమార్ మేడి వినోద్ కుమార్ కలగోని అనిల్ కుమార్ పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్ సంగు రాంప్రసాద్ మరియు బోయినపల్లి విద్యాసాగర్ మరియు పట్టణ ఫోటోగ్రాఫర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

